క్లుప్తంగా

రజతోత్సవ సభలను విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జర్నలిస్టులు

మిర్యాలగూడ టౌన్ : హైదరాబాద్‌లో ఈనెల 31న జలవిహార్‌లో నిర్వహించే టీజేఎఫ్ రజతోత్సవ సభలను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యుజే(హెచ్‌-143) జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్ పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో యూనియన్ సర్వసభ్య సమావేశం రాష్ట్ర నేత అన్నబోయిన మట్టయ్య అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ×చలో హైదరాబాద్‌*ి పోస్టరును ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేషరాజుపల్లి వీరస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి దండ భాస్కర్, మల్లే నాగిరెడ్డి, వీరగనేని లక్ష్మినారాయణ, బొంగరాల మట్టయ్యలతో పాటు పలువురు జర్నలిస్టులున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ : దామరచర్లలోని నర్సాపూర్ కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నర్సాపూర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలనీ ఏర్పడినప్పుడు ఏర్పాటు చేసిన విద్యుత్ స్థంబాలు శిథిలావస్థకు చేరాయన్నారు. ఎన్నో ఏండ్లుగా కబ్జాలో ఉన్న రైతులకు ప్రభుత్వం బేషరతుగా పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జమ్ముల కోటయ్య, ఉదయ్, రాములు, శాంత, నిర్మల, సంప్తి, తులసియా, శ్రీను పాల్గొన్నారు.

టీబీ వ్యాధిపై అవగాహన



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు

చింతపల్లి : మండల కేంద్రంతోపాటు మండలంలోని గ్రామాల్లో ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం చింతపల్లి మండలం కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో మండల పీహెచ్‌సీ డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో టీబీ వ్యాధిపై అవగాహన, స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండటం, గళ్ల పడటం లాంటి లక్షణాలుంటే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రిలో పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. ఛాతిలో నొప్పి, జ్వరం, ఆకలి మందగించడం లాంటి లక్షణాలుంటే అశ్రద్ధ చేయకుండా టీబీ పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ముగిసిన మహిషాసురమర్ధిని జాతర

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండల కేంద్రంలో వారం రోజులుగా జరుగుతున్న మహిషాసురమర్ధిని అమ్మవారి జాతర సోమవారం దీవెనబండారు కార్యక్రమంతో ముగిసింది. ముందుగా మహిషాసురమర్ధిని అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు వెల్లటూరి రాంమోహన్ శర్మ వేద మంత్రతోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా అభిషేకాలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రఫెల్ ఫాదర్ మృతికి సంతాపం



రఫెల్ ఫాదర్ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న దూదిపాల వేణుధర్‌రెడ్డి

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి సంజీవని ట్రస్ట్ చైర్మన్ రఫెల్ ఫాదర్ మృతి బాధాకరమని పీసీసీ సభ్యుడు దూదిపాల వేణుధర్‌రెడ్డి అన్నారు. సోమవారం రఫెల్ ఫాదర్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రఫెల్ ఫాదర్ సేవలను గుర్తుచేసుకున్నారు. నివాళులర్పించిన వారిలో గడ్డం శ్రీరాములు, గాజుల రాజేష్, వనం శ్రీను, అరవింద్‌నాయక్, వస్కుల కృష్ణయ్య, పోలేని యాదయ్య, చెట్టుపల్లి శ్రీను తదితరులు ఉన్నారు.

మున్సిపల్ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా..

- వంద రోజుల ప్రత్యేక ప్రణాళిక
- జూన్ 2వ తేదీ నుంచి ప్రారంభం
- అభివృద్ధి, పారిశుద్ధ్యం, వైద్యం, మహిళా సాధికారత తదితర అంశాలపై కార్యాచరణ



మిర్యాలగూడ మున్సిపాలిటీ

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్రంలో మున్సిపల్ ఉన్నతాధికారులు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మోడల్‌సిటీ' కార్యక్రమంలో భాగంగా కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (ఐఏఎస్) అధికారిని టీకే శ్రీదేవి ఆదేశాల మేరకు జూన్ 2 నుంచి నుంచి సెప్టెంబరు 9వ తేది వరకు వంద రోజుల కార్యక్రమాన్ని చేపట్టేందుకు మిర్యాలగూడ మున్సిపల్ శాఖ అధికారులు శ్రీకారం చూట్టారు. ఈ వంద రోజుల్లో వివిధ అంశాలకు సంబంధించిన ప్రత్యేక ప్రతిభను చూపటానికి మున్సిపల్ అధికారులు రెవెన్యూ, ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్, శానిటేషన్, పట్టణ పేదరిక నిర్మూలన సిబ్బందితో టీంలుగా ఏర్పడి ప్రణాళిక తయారు చేశారు. దీనిలో భాగంగానే మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రత్యేక దృష్టిని సారించింది. మున్సిపాలిటీలోని ఇంజనీరింగ్, శానిటరీ, టౌన్‌ప్లానింగ్, మెప్మా, రెవెన్యూ విభాగాల అధికారులతో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి వంద రోజుల కార్యక్రమ ప్రణాళికను తయారుచేశారు. మోడల్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర మున్సిపాలిటీలకు ప్రభుత్వం వంద రోజుల కార్యక్రమం చేపట్టేందుకు తీసుకొచ్చింది. ఈ వంద రోజుల ప్రణాళికను సమర్ధవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. వంద రోజుల ప్రణాళిక సమావేశంలో అత్యవసర సమావేశాన్ని కూడా నిర్వహించారు.

అభివృద్ధి కార్యాచరణ ఇదే..

- వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ డెంగీ, మలేరియా తదితర వ్యాధులపై ప్రజలకు అవగాహన
- మున్సిపాలిటీలో తాగునీటి వనరులు శుభ్రం చేయడం, క్లోరినేషన్ వేయడం, అవసరమైన కిట్లు అందుబాటులో ఉంచాలి
- ఇంకుడు గుంతలు లేని ఇళ్ల వద్ద ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టేలా..
- మురుగు కాలువాల్లో పూడికతీ, డ్రెయినేజీ, పారిశ్యు వ్యవస్థ మెరుగుపై అధికారుల ప్రత్యేక దృష్టి, వాడల్లో పర్యటించడం
- ఆస్తి, నీటి, వాణిజ్య, పన్నుల వసూళ్లపై వార్డు సభ్యులు ప్రత్యేక దృష్టి, ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహణ

పకడ్బందీగా అమలు



జూన్ 2 వ తేదీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నుంచి వంద రోజుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడ్తాం. ఈ ప్రణాళికను అమలు చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి. వివిధ అంశాలను కార్యాచరణలో పొందుపరిచాం వాటిని వంద రోజుల్లో పూర్తి స్థాయిలో అమలు చేస్తాం.

– మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

- మున్సిపాలిటీలో తడి, పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహన
- శిథిలావస్థలోకి చేరిన ఇళ్లను గుర్తించడం
- ఖాళీ స్థలాల్లో చెత్త, చెదారం తొలగింపు
- మున్సిపాలిటీలో నూతన సమభావన సంఘాల ఏర్పాటు గుర్తింపు, మహిళా సంఘాలకు ఇందరా క్రాంతి పథకం కింద వ్యక్తి గత రుణాలు
- చేతి వృత్తుల్లో భాగంగా జ్యూట్ బ్యాగుల తయారీలో భాగంగా వారిని గుర్తించి వారికి రుణాలు ఇప్పించడం
- మున్సిపాలిటీలో థర్డ్‌జండర్స్‌ను గుర్తించి వారితో సంఘాల ఏర్పాటు
- స్ట్రీట్ వెండర్స్ సంఘాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటి బలోపేతానికి చర్యలు
- మున్సిపాలిటీలో 175 సంఘాల మహిళలకు రూ.12కోట్ల రుణాలు ఇప్పించే లక్ష్యం

ఫారెస్ట్ భూములను రక్షించాలని ధర్నా



ఫారెస్ట్ రేంజర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఆయా సంఘాల నాయకులు

మిర్యాలగూడ : మిర్యాలగూడ రేంజర్ పరిధిలోని ఫారెస్ట్ భూములను రక్షించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల నాయకులు సోమవారం పట్టణంలోని ఫారెస్ట్ రేంజర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ దామరచర్ల మండలం రాజగట్టు బ్లాక్ పరిధిలోని ఫారెస్ట్ భూములను కొంతమంది కబ్జా చేస్తున్నప్పటికీ మిర్యాలగూడ రేంజర్ అధికారి పట్టించుకోవడం లేదన్నారు. అటవీ భూములను కాపాడాలని ఫారెస్ట్ సర్కిల్ కార్యాలయంలో, జిల్లా కలెక్టర్‌కు గతంలో ఫిర్యాదు చేయగా జిల్లా అధికారులు విచారణకు ఆదేశించినప్పటికీ మిర్యాలగూడ రేంజర్ పట్టించుకోకుండా ఫిర్యాదు చేసిన వారిపై దురుసుగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. కబ్జాదారులకు మద్దతునిచ్చే అటవీశాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి కబ్జాకు గురైన ఫారెస్ట్ భూములను స్వాధీనం చేసుకోని కబ్జారాయుళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్, మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, ఎంఐఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్‌ఫారుఖ్, నాయకులు ఇస్లావత్ సైదానాయక్, పరంగి సురేష్, జక్కా నాగేశ్వర్‌రావు, గంధం దేవేందర్, సూర్యనాయక్, జగన్‌నాయక్ పాల్గొన్నారు.

బీసీలకు సముచిత స్థానం కల్పించాలి

మిర్యాలగూడ టౌన్ : త్వరలో ఏర్పాటు కానున్న మంత్రి వర్గ విస్తరణలో బీసీలకు సముచిత స్థానాన్ని కల్పించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎన్ఎస్‌పీ క్యాంపులో మహాత్మా జ్యోతిరావ్ పూలే (బీసీ భవనం)లో నిర్వహించిన యువజన సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మంత్రి వర్గ విస్తరణతో పాటు అప్పటికే అగ్రవర్ణాల వారు ఉన్నారని, అదే విధంగా ప్రభుత్వం ప్రకటించే నామినేటెడ్ పోస్టులన్నీంటిలోని అగ్రవర్ణాలకే దక్కుతాయని ఆరోపించారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు దాసరాజు జయరాజ్,మహేష్ గౌడ్, సురేష్ యాదవ్, గంగాధర్ ఉపేందర్, శ్రీను, శంకర్ తదితరులున్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

చింతపల్లి : మండల పరిధిలోని గ్రామంలోని సర్వే నంబర్ 3లో ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం గ్రామస్తులు తహసీల్దార్ కార్యక్రమం ఎదుట నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్ రమాకాంత్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి సుమారు 20గుంటల ప్రభుత్వ భూమిని ఆక్రమించారని ఆరోపించారు. గ్రామానికి సంబంధించిన తాగునీరు బోరుతో పాటు పైప్‌లైన్ కూడా ఆక్రమించారని ఆరోపించారు. ఇదే భూమి నుంచి రైతులు వెళ్లేందుకు గత పూర్వికుల నుంచి ఏర్పాటు చేసుకున్న నక్ష బాట కబ్జా చేసినట్లు తెలిపారు. గతంలో ప్రభుత్వ అధికారులు, సర్వేయర్ భూమిని సర్వే నిర్వ హించి ప్రభుత్వ భూమి, నక్ష బాట ఉందని నివేదిక అందించినప్పటికి గ్రామానికి చెందిన కొంతమంది రాజకీయ నాయకుల ప్రొద్బలంతో భూమిని ఆక్రమించారాని ఆరోపించారు. వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వ భూని పరిరక్షించాలని కోరారు.. నిరసన వ్యక్తం చేసిన వారు వీరమళ్ల బిక్షపతి, వెంకటయ్య, సత్తయ్య, విరమళ్ళ శ్రీనివాస్, బుచ్చి రెడ్డి, మెండే రాములు, రాము, పరమేష్ సోనగంటి గోవర్ధన చారీ ఉన్నారు.

అక్రమ కట్టడాలు చేపడితే చర్యలు తప్పవు

చింతపల్లి : ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ కట్టడాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ రమాకాంత్ శర్మ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని 154 సర్వే నంబర్లలో అక్రమంగా చేపడుతున్న కట్టడాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వర్కాల గ్రామ సర్వే నంబర్154లో ప్రభుత్వం పునరావాసం కింద భూసేకరణ చేపడుతుందన్నారు. ఇప్పటికే మూడు సార్లు నోటిఫికేషన్ జారీ చేసి భూములు స్వీకరించినట్టు తెలిపారు. కొంతమంది భూ నిర్వాసితులు తమ భూముల్లో అక్రమ నిర్మాణాలను చేపట్టడం సరికాదన్నారు. ప్రభుత్వ అవసరాల నిమిత్తం ఇప్పటికే భూములను స్వీకరించినట్లు తెలిపారు. అక్రమ కట్టడాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. 154 సర్వే నంబర్లు చేపట్టిన అక్రమ కట్టడాలను కూల్చివేస్తామని తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ సునీత రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

ప్రతి హామీని అమలు చేస్తున్నాం

- సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి



పెద్దవూర : కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి



త్రిపురారం : బంగారు మైసమ్మ తల్లి ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

పెద్దవూర : ఆర్థికంగా కొంత కష్టంగా ఉన్నప్పటికీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని ఇది రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 118మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, 8మంది షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా ప్రతి పేదవాడికి కడుపునిండా భోజనం చేసేలా చారిత్రాత్మకమైన సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు నిర్మించి సొంతింటి కళను సాకారం చేస్తామన్నారు. నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. అనంతరం గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు నిర్మించి ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రాష్ట్రవ్యాప్తంగా రుణవిముక్తిల్ని చేశామని వీనిలో భాగంగా మండలంలో 560 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ జయశ్రీ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో సుధీర్‌కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పబ్బు యాదగిరి, ఏఎంసీ డైరెక్టర్లు ఊరె వెంకన్న, లక్ష్మయ్య, ఆర్ఐ దండ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చామల సువర్ణ, కిలారి మురళి, ఎండీ.హైమద్‌అలీ, రంజాన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సావిత్రి బంగారు మైసమ్మ జాతర

త్రిపురారం : మండలంలోని లోక్యాతండాలో గిరిజనులు ఆరాధ్యంగా కొలిచే సావిత్రి బంగారు మైసమ్మ తల్లి జాతరను తండావాసులు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కొత్త కుండల్లో బోనాలు వండి అమ్మవారికి నేవేద్యం సమర్పించారు. లోక్యాతండాలో పర్యటించిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి.. సావిత్రి బంగారు మైసమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజాలు చేశారు. ఎమ్మెల్యేను గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దనావత్ భాస్కర్ నాయక్, నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, గ్రామస్తులు పాల్గోన్నారు.

సేంద్రియ ఎరువులతో రైతులకు మేలు



మాట్లాడుతున్న ఏఓ సరిత

హాలియా : సేంద్రియ ఎరువులను వినియోగించడం ద్వారా రైతులకు మేలు చేకూరుతుందని హాలియా వ్యవసాయాధికారి సరిత అన్నారు. సోమవారం అనుముల మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో కిసాన్ సంగోష్టి కార్యక్రమంలో భాగంగా సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వ్యవసాయ సాగులో రైతులు రసాయన ఎరువులు వాడడం వల్ల ప్రతి ఏటా భూసారం తగ్గిపోతోందని, దీంతో రాబోయే రెండు, మూడు తరాల్లో వ్యవసాయానికి ఉపయోగపడే భూమి ఎక్కడా లేకుండా పోతుందన్నారు. కార్యక్రమంలో మద్రాస్ ఫర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మిర్యాలగూడ మేనేజర్ రామారావు, ఏఈఓ నాగయ్య, రైతులు బ్రహ్మానందరెడ్డి, వెంకట్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, కోటిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కొండలు, సైదులు, ముత్యాలు, రామయ్య, గోవింద్, మట్టారెడ్డి పాల్గొన్నారు.

అలరించిన సినీ స్వరాభిషేకం

మిర్యాలగూడ : ఈనెల 28న నట సార్వభౌముడు, ఎన్‌టీఆర్ జయంతి సందర్భంగా సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో మిర్యాలగూడ కళావేదిక ఆధ్వర్యంలో సినీ స్వరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ కళా వేదిక సభ్యులు మాట్లాడుతూ.. సాంఘిక, పౌరాణిక సినిమాల్లో అనేక పాత్రల ద్వారా ఎన్‌టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. అనేక పాత్రలు ఆయన నట విశ్వరూపానికి నిదర్శనమన్నారు. కాగా, సినీ స్వరాభిషేకం పలువురిని ఎంతగానో అలరించింది. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు జి.సాయిలు, మండడి లక్ష్మమ్మ, మాధవరావు, రవీందర్, ఉమాకర్‌రెడ్డి, సైదులు, వెంకటాచార్యలు, గాయకులు ఏలే సత్యనారాయణ, ఎం.సత్యనారాయణచారి, జె.శ్రీనివాస్‌చారి, కందుకూరి సుదర్శన్, గుంటోజు సత్యనారాయణచారి, కె.శ్రీనివాస్, ఆర్వి ప్రతాప్, ఎస్.సత్యనారాయణ, ఎల్లయ్య, శేఖర్, సరస్వతి, ఆండాల, నాగమణి, మైథిలి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



సాత్విక్‌ను అభినందిస్తున్న విజయభాస్కర్‌రెడ్డి

హాలియా : జాతీయస్థాయి సబ్ జూనియర్ నెట్‌బాల్ పోటీలకు లక్ష్య స్కూల్ విద్యార్థి ఎస్ సాత్విక్ ఎంపికైనట్లు ఆ పాఠశాల డైరెక్టర్ నాగేండ్ల విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థి సాత్విక్‌ను అభినందించి మాట్లాడారు. ఈ నెల 16, 17, 18వ తేదీల్లో జనగాం జిల్లా కేంద్రంలో జరిగిన అంతర్ జిల్లాస్థాయి సబ్ జూనియర్ నెట్‌బాల్ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థి సాత్విక్ చక్కటి ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి సబ్ జూనియర్ నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 28, 29, 30వ తేదీల్లో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ పోటీల్లో విద్యార్థి సాత్విక్ పాల్గొంటాడని పేర్కొన్నారు. విద్యార్థి సాత్విక్‌ను పాఠశాల డైరెక్టర్ సతీష్, ప్రధానోపాధ్యాయుడు అనుముల శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి రవి, ఉపాధ్యాయులు అభినందించారు.

తాళ్లగడ్డలో మౌలిక వసతులు కల్పించాలి

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాళ్లగడ్డలో సౌకర్యాలు లేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కాలనీలో తక్కువ ధరకు ఇళ్ల స్థలాలు వస్తున్నాయని గతంలో అనేకమంది పేదలు కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు ఆ స్థలాలు చెరువు శిఖం భూమిలో ఉన్నాయని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్కడ నివసించే పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకురాలు ఎస్‌కే.షమీం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీపీఐ నాయకులు పద్మ, అంజమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, ముత్తులింగం తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు జూదరులు అరెస్ట్

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని అల్వాల గ్రామంలో జూదం స్థావరాలపై పోలీసులు సోమవారం తనిఖీలు చేసి ఐదుగురిని అరెస్ట్ చేశారు. ఎస్ఐ వీరశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం .. మండలంలోని అల్వాల గ్రామశివారులో జూదం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించారు. ఐదుగురు పట్టుపడగా, ముగ్గురు పరారీలో ఉన్నారు. పట్టుబడిన వారి నుంచి రూ.30,200, ఐదు సెల్‌ఫోన్లు, ఐదు బైక్‌లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సంపద సృష్టించే కార్మికులకు తీవ్ర అన్యాయం

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి



మాట్లాడుతున్న పల్లా నర్సింహారెడ్డి

పెద్దఅడిశర్లపల్లి : శ్రమ ద్వారా సంపదను సృష్టించే కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తూ పెట్టుబడిదారులకు లక్షల కోట్ల ప్రజాధనాన్ని మోదీ అప్పనంగా పంచిపెడుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి విమర్శించారు. సోమవారం పెద్దఅడిశర్లపల్లి మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద జరిగిన సీపీఐ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఐదు శాతం జనాభా కలిగిన కార్పొరేట్, పెట్టుబడిదారులకు సంపద పెరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, మండల కార్యదర్శి కుంభం జయరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర మూలమలుపులు

పెద్దవూర : మండలంలోని గ్రామీణ రోడ్లపై ఉన్న మూల మలుపులు, దట్టంగా పెరిగిన కంపచెట్లు రోడ్లను కమ్మేసి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. గ్రామీణ రహదారులైన పెద్దవూర-గర్నెకుంట రహదారిపై 3 కిలోమీటర్ల పరధిలోనే గర్నెకుంట వరకు 48, ఈదులగూడెం వరకు 2కిలోమీటర్ల పరిధిలో 25, బసిరెడ్డిపల్లి నుంచి శిర్సనగండ్ల వరకు 4కిలోమీటర్ల పరిధిలో 40, నాయినవానికుంట నుంచి పర్వేదుల వరకు 26, తంగెళ్లతండా నుంచి పొల్తీతండా వరకు కిలోమీటర్నర దూరంలో 15 మూలమలుపులు ఉన్నాయి. వీటిలో చాలావరకు అతి ప్రమాదకరంగా ఎస్, యూ ఆకారంలో ఉన్నాయి. ఈ రహదారులపై డ్రైవింగ్‌లో నిపుణులైన వారు వాహనాలు నడిపితేనే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కొత్తగా నేర్చుకొనే వారైతే ఏదో ఒక మూలమలుపు వద్ద పడిపోవాల్సిందే. ఈ రహదారుపై నిత్యం స్కూల్ బస్సులు, లారీలు, ట్రాక్టర్లు, ద్వి చక్రవాహనాలు, ఆటోలు వెళ్తుంటాయి. మూలమలుపుల వద్ద డ్రైవర్ ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా ప్రాణాలు హరిమనాల్సిందే. ప్రమాదక మూలమలుపుల వద్ద ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేయలేదు. దీంతో దగ్గరకు వచ్చేదాక మూలమలుపు ఉన్నట్లు తెలియడం లేదని వాహనదారులు వాపోతున్నారు. మూలమలుపులు ఉన్న ప్రదేశాలలో రోడ్లను కమ్మేసిన కంపచెట్లను తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



పొల్తీతండా రోడ్డుపై ఉన్న ఎస్ ఆకారపు మూలమలుపు



మూలమలుపును కమ్మేసిన చెట్లు



తంగెళ్లతండా వద్ద రోడ్డుపై వంతెన వద్ద..



ఈదులగూడెం రోడ్డుపై ఎస్ ఆకారపు మూలమలుపు

నీటి ప్రవాహానికి అడ్డుగా కంపచెట్లు

పెద్దఅడిశర్లపల్లి : పుట్టంగండి లింక్ కెనాల్ నుంచి పెండ్లిపాకలకు నీటిని అందించే డి–7 కాలువను కంపచెట్లు కమ్మేశాయి. కాలువలో నీటి ప్రవాహానికి కంపచెట్లు అడ్డుపడుతున్నాయి. 2వ కిలోమీటర్ వద్ద పూర్తిగా కంపచెట్లు నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటుడడంతో భవిష్యత్తులో ప్రమాదం పొంచి ఉందని రైతులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి డి–7కాలువకు ఇరువైపులా పెరిగిన కంపచెట్లను తొలగించాలని కోరుతున్నారు.



డి-7కాలువకు ఇరువైపులా పెరిగిన కంపచెట్లు